దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

దివ్యాంగులతో ప్రేమగా మెలగాలి

● జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 : దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలతో మెలగాలని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. జిల్లా మహిళా శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆలింకో కంపెనీ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో ఆలింకో వారిచే నిర్వహించిన శిబిరంలో వివిధ రకాల ఉపకరణములకు ఎంపిక చేయబడిన వారికి ఉపకరణములు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ద్వారా 603 సహాయ ఉపకరణాలు అందించినందుకు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీలు నరాల నిర్మలావెంకటస్వామి, సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీలు సుబ్బూరు బీరుమల్లయ్య, తోటకూరి అనూరాధ, సంక్షేమాధికారి కృష్ణవేణి, ఆలింకో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ నీతూదూబే, పీఓ రవిశంకర్, దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడు నర్సింహులు, సభ్యులు ప్రకాశ్, అశోక్, జిల్లా వెల్ఫేర్ ఆఫీస్ సూపరింటెండెంట్ శశికళ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

దాతల సహకారం అభినందనీయం

● కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 : సమాజహిత కార్యక్రమాలకు దాతలు సహకరించడం అభినందనీయమని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. గురువారం కలెక్టరేటు కార్యాలయ సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షలకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు అల్పాహార పంపిణీకి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ.4 లక్షలు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంపా నాగేందర్ తల్లి మంచాల సరోజనమ్మ పేరున రూ.లక్ష, ఆత్మకూర్ మండలం సోనాలికా షోరూమ్ ఆధ్వర్యంలో రూ.25 వేల చెక్కులను కలెక్టరు సమక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దాతలు ముందుకొచ్చి విద్యార్థులకు అల్పాహారం అందించడం హర్షణీయమన్నారు. జిల్లాలోని యాదగిరిగుట్ట, రాజపేట, వలిగొండ మండలాల్లో దాతల సహకారంతో అల్పాహారం అందిస్తున్నట్లు, మిగిలిన మండలాలకు సంబంధించి ఈ రోజు అందించిన ఆర్థిక తోడ్పాటుతో 4 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ నాగభూషణం మాట్లాడుతూ.. ఇలాంటి ఉపయోగకర కార్యక్రమాల్లో ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జాల గ్రామంలో వెంకటేశ్వరుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

కనులపండువగా వేంకటేశ్వరుడి శోభాయాత్ర

రాజాపేట, ఫిబ్రవరి 15 : మండలంలోని రేణికుంట శివారులో రేయిన్‌బో రియల్టర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి వేంకటేశ్వరస్వామి ఆలయ పూర్ణప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పాముకుంట, జాల, కొత్త జాల, కుర్రారం, పారుపల్లి, బొందుగుల గ్రామాల్లో స్వామివారి విగ్రహంతోపాటు మూలవిరాట్‌ల శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. శోభాయాత్రకు మహిళలు పెద్దఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర భద్రీనాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, పట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, గుర్రాల నరేశ్, భోగ జ్ఞానేందర్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఆలయంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేశ్, నాయకులు గౌరీశంకర్, నర్సింహ, ధర్మకర్తలు యాదగిరి, బాలరత్నం, రమేశ్, కృష్ణ, యాదగిరి, సిద్ధిరాములు, బాల నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, వరమ్మ, పారిజాత పాల్గొన్నారు.

భద్రావతి-భావనారుషి కల్యాణం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో గురువారం భద్రావతిదేవి భావనారుషి కల్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వస్తీవాచనం, నవగ్రహ పూజ, ధ్వజారోహణం, శాంతి హోమం చేపట్టారు. ఆనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గోశిక నర్సింహ, భావనారుషి, గంజి వెంకటేశం, బడుగు సుజాత, వనం హరికృష్ణ పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చనలో పాల్గొన్న భక్తులు

స్నేహితుడి పెండ్లికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

● కారు పల్టీ కొట్టి ఒకరు మృతి, నలుగురికి గాయాలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి15 : స్నేహితుడి వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా కారు అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఓ వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని వంగపల్లి జాతీయ రహదారిపై తెల్లవారుజామున చోటుచేసుకుంది. సీఐ రమేశ్ తెలిపిన వివరాలు.. హైదరాబాద్‌లోని దమ్మాయిగూడకు చెందిన రాహుల్(25)తోపాటు తన మిత్రులు మనోజ్‌రెడ్డి, కార్తీక్, రాజు, ఈసీఐఎల్‌కు చెందిన సాయిచరణ్‌రెడ్డి బుధవారం ఉదయం కారులో బయల్దేరి జనగాం జిల్లాలో స్నేహితుడి వివాహానికి హాజరయ్యారు. తిరిగి గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు వస్తుండగా 4:30 గంటల సమయంలో వంగపల్లి సమీపంలోకి రాగానే మోటకొండూర్ జంక్షన్ వద్ద కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ప్రమాదంలో రాహుల్ అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

సంత్ సేవాలాల్ బోధనలు ఆచరణీయం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం, ఫిబ్రవరి15 : సంత్ సేవాలాల్ బోధనలు నేటి సమాజానికి ఆచరణీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చీకటిమామిడిలో సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాలు మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా నుంచి తిరుమలనాథ స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. అరంతరం ఆయన మాట్లాడుతూ.. బంజారాలా అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధుల కేటాయింపునకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాలోతు శ్రీరాములునాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగిర్తి మల్లేశ్, మోకు మధుసూదన్‌రెడ్డి, శ్రీహరి నాయక్, రాజునాయక్, బంజారా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రాంపురంలో సేవాలాల్ జయంతి

తుర్కపల్లి : మండలంలోని రాంపురంలో సేవాలాల్ జయంతి నిర్వహించారు. ఎంపీటీసీ ప్రతిభారాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దూనాయక్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : సంత్ సేవాలాల్ జయంతిని మండలంలోని రెడ్డినాయక్‌తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బైక్‌ర్యాలీ నిర్వహించి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భూక్యా రఘునాయక్, మంజునాయక్, రాంజీనాయక్, రమేశ్ నాయక్, బాలూనాయక్, శక్రునాయక్, నంద, సురేశ్, ప్రవీణ్, వినోద్, నరేశ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : చీకటిమామిడి,సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి : రాంపురంలో సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

ముగిసిన పారిశుధ్య వారోత్సవాలు

తుర్కపల్లి, ఫిబ్రవరి 15 : ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల ముగింపులో భాగంగా నిర్వహించిన గ్రామసభను జడ్పీ సీఈఓ శోభారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తుర్కపల్లిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, బోరెడ్డి వనజ, శ్రీనివాస్‌యాదవ్, తాసీల్దార్ దేస్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పడాల వనితాశ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న పారిశుధ్య వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు..

ఆత్మకూరు(ఎం) : పారిశుధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని పారిశుధ్య కార్మికులను సన్మానించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మాశ్రీశైలంగౌడ్, ఎంపీడీఓ నిరంజన్‌వలి, ఎంపీటీసీ యాస కవిత, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు నగేశ్, లక్ష్మిరెడ్డి, చందర్‌గౌడ్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పారిశుధ్య సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

● చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి15 : మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు లింగస్వామి, రాజ్యలక్ష్మి, మల్లేశ్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దు

● మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

అడ్డగూడూరు,ఫిబ్రవరి 15 : పరీక్షలంటే భయపడి విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో ఆయన విద్యార్థులతో సమావేశమై ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ రూప, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డగూడూరు కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

కుట్టుమిషన్ల పంపిణీ

చౌటుప్పల్, ఫిబ్రవరి15 : పట్టణ కేంద్రంలో గురువారం పది మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో కేపీ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు వారికి కుట్టుమిషన్ రిపేరింగ్, కుట్టు శిక్షణలో మెళకువలు నేర్పించారు. కార్యక్రమంలో ప్రోగాం ఇన్‌చార్జి రాజ్‌కుమార్, కృష్ణప్రసాద్, శశికుమార్, ఉన్నీసా, నర్సింహాచారి పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

చౌటుప్పల్, ఫిబ్రవరి15 : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దీప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బ్యుటీషియన్ కోర్సు శిక్షణకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 15 : మండలంలోని జలాల్పూర్ రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో బ్యుటీషియన్ కోర్సు శిక్షణకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ సాయిలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కోర్సుకు పదో తరగతి పాసైనవారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు జిరాక్స్ సెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డుతో 21న ఉదయం 10 గంటలకు సంస్థలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9133908000, 9133908111 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

● వివిధ కార్మిక సంఘాల నాయకులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 15 : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పాషా, ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షుడు లగ్గోని వెంకటేశంగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంటించి మాట్లాడారు. కార్యక్రమంలో బత్తుల దాసు, రవీందర్, బాలాజీ, రఘుపతి, పాలకూర్ల వెంకటయ్య, మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, అంజయ్య, అశోక్, నాగమణి పాల్గొన్నారు.

వలిగొండ : నేటి సమ్మెను సందర్భంగా ఎంపీడీఓ జితేందర్‌రెడ్డికి పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పైళ్ల గణపతిరెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలను అందజేయాలని కోరారు.

రామన్నపేట : సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రామన్నపేట, మోత్కూరు మండలాల కార్యదర్శులు ఊట్కూరి నర్సింహ, అన్నెపు వెంకట్, నర్సింహ, సమ్మయ్య, సత్యనారాయణ, నగేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పోస్టర్లను అంటిస్తున్న సంఘాల నాయకులు

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్

కిరణ్‌కుమార్

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 : మండలంలోని సిరివేణికుంట మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పడాల వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా నాగు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బొర్ర రమేశ్, ప్రధాన కార్యదర్శిగా నాగు వినోద్‌కుమార్, కోశాధికారిగా బొర్ర నరేశ్‌ను ఎన్నుకున్నారు. రవీందర్, నర్సింగ్‌రావు, సురేశ్, ప్రభాకర్, పద్మయ్య, ప్రవీణ్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.

రామన్నపేట : వెల్లంకి గ్రామంలో నీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి15 : గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు సిరిపురం, వెల్లంకిలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెల్లంకిలో పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మధుర కవి కూరెళ్ల విఠలాచార్యను సన్మానించారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మరో రెండు గ్యారెంటీలను నెలరోజుల్లో అమలు చేస్తామన్నారు. మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్‌మోహన్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రేహాన్, వనం హర్షిణి, బడుగు రమేశ్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, గోగు పద్మ, మండలాధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శిరీష, రాజిరెడ్డి, నర్సిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం) యువతకు పోలీస్ ఉద్యోగాలు

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు

ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 15 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్వహించిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ప్రతిభ కనబరిచిన మండల యువత పోలీస్ ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన వారు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఉద్యోగాలు పొందిన వారిలో బాసవాడ సంధ్య, పరకాల సునీత, పైళ్ల రమేశ్, ఎలిమినేటి రమేశ్, బీసు నరేశ్, మల్లం సూర్యతేజ, కందడి మహిపాల్‌రెడ్డి, వనం మహేశ్, లోడి అఖిల, ఎలగందుల దివ్య, కందారపు అనిత ఉన్నారు. వీరిని గ్రామ పోలీస్ అసోసియేషన్‌తో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

పిలాయిపల్లి కాల్వకు గోదావరి జలాలు మళ్లించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

పంతంగిలో పర్యటిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ తదితరులు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి15 : చౌటుప్పల్, పోచంపల్లి మండల ప్రజలకు తాగు, సాగునీటిని బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా పిలాయిపల్లి కాల్వకు గోదావరి జలాలు మళ్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం మండలంలోని పంతంగిలో పార్టీ విరాళాల సేకరణలో ఆయన మాట్లాడారు. చౌటుప్పల్, పోచంపల్లి మండలాల ప్రజలు మూసీ జలాల కలుషితంతో తాగునీటికీ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చీరిక సంజీవరెడ్డి, గడ్డం వెంకటేశం, అంతటి అశోక్, చీరిక అలివేలు, రత్నం శ్రీకాంత్, రొడ్డ భగత్, సిద్ధగోని శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎం) తాసీల్దార్‌గా రవికుమార్

రవికుమార్

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 15 : ఆత్మకూరు(ఎం)తాసీల్దార్‌గా రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను సంగారెడ్డి జిల్లా నుంచి ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ తాసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆండాలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

టీఎస్‌యూటీఎఫ్ పోచంపల్లి మండల కమిటీ

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 15 : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా వి.అనురాధ్ కుమార్, జి.కళావతి, ప్రధాన కార్యదర్శిగా ఎం.అంజయ్య, కోశాధికారిగా ఈ.సోమిరెడ్డి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, మండల సీనియర్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు జయశ్రీ

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 15 : పట్టణంలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో గురువారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా జయశ్రీ ఆధ్వర్యంలో వైద్య బృందం వైద్యసేవలు అందించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, సభ్యులు ఉపేందర్, స్పందన, వివేక్ పాల్గొన్నారు.

మధ్యాహ్నం ఎండ.. ఉదయం మంచు

చౌటుప్పల్ పట్టణాన్ని గురువారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 8 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. రహదారులపై వాహనాలు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. కొన్ని రోజులుగా మధ్యాహ్నం ఎండలు భగ్గుమంటుండగా ఒక్కసారిగి పొగమంచుతో చలి వాతావరణం నెలకొన్నది.

– చౌటుప్పల్, ఫిబ్రవరి 15